● ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు


శృంగవరపుకోట: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


గజపతినగరం: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య / శృంగవరపుకోట: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు


కొత్తవలస: రామలింగపురం పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు

మురిసిన మువ్వన్నెల జెండా

స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాలు, కోర్టుల్లో జాతీయ జెండాను అధికారులు, ప్రజాప్రతినిధులు, జడ్జిలు ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆటలు, పాటలు, క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలగా నిలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు బహుమతులు అందజేశారు. - గజపతినగరం/ చీపురుపల్లి/ఎస్.కోట సాక్షి నెట్ వర్క్


చీపురుపల్లి: కోర్టులో నిర్వహించిన వేడుకల్లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్


ఎల్.కోట: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు


చీపురుపల్లి: జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ వెంకటనర్సమ్మ / గంట్యాడ: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ హైమావతి


గజపతినగరం: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక


వేపాడ: సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, అధికారులు / మెరకముడిదాం: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ కృష్ణవేణి


చీపురుపల్లి రూరల్(గరివిడి): జెండా వందనం చేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ శ్రీనివాసరావు

● మండల పరిషత్ కార్యాలయాల్లో ...


బొండపల్లి: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ చలం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు


గుర్ల: జెండా వందనం చేస్తున్న ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు

● కోర్టుల్లో ...


గజపతినగరం: జెండా ఎగురవేస్తున్న జడ్జి కనకలక్ష్మి / చీపురుపల్లి: జాతీయ జెండా ఎగుర వేస్తున్న న్యాయమూర్తి విజయ రామేశ్వరి, వేడుకల్లో ఎంపీ చంద్రశేఖర్


శృంగవరపుకోట: జెండా వందనం చేస్తున్న న్యాయమూర్తి వాణి

● పోలీస్ కార్యాలయాల్లో ..


వేపాడ: వల్లంపూడిలో జెండా ఎగురవేస్తున్న ఎస్ఐ రాజేష్


జామి: జెండా ఎగురవేస్తున్న ఎస్ఐ వీరబాబు


చీపురుపల్లి: వృద్ధులకు భోజనాలు అందిస్తున్న సీఐ సంజీవరావు, ఎస్ఐ సన్యాసినాయుడు


గజపతినగరం: అగ్నిమాపక శాఖ కార్యాలయంలో జెండా వందనం


గజపతినగరం: జెండా ఎగురవేస్తున్న సీఐ ఎల్.అప్పలనాయుడు

● రెవెన్యూ కార్యాలయాల్లో...


చీపురుపల్లి: ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్డీఓ అప్పారావు, సిబ్బంది


కొత్తవలస: సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సబ్‌రిజిస్ట్రార్, సిబ్బంది


లక్కవరపుకోట: వేడుకల్లో తహసీల్దార్ ఆదిబాబు, రెవెన్యూ సిబ్బంది


కొత్తవలస: వేడుకల్లో ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, అధికారులు


గజపతినగరం: సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సబ్‌రిజిస్ట్రార్ చిన్నమ్మలు, తదితరులు


మెరకముడిదాం: జెండా ఎగురువేస్తున్న తహసీల్దార్ విజయభాస్కర్


జామి: జెండా వందనం సమర్పిస్తున్న ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ సరయు


చీపురుపల్లి: జెండా ఎగుర వేస్తున్న జెడ్పీటీసీ శిరీష / దత్తిరాజేరు: జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు

● విద్యాలయాల్లో...


చీపురుపల్లి రూరల్(గరివిడి): వెటర్నరీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో డీన్ మక్కేన శ్రీను, విద్యార్థులు


కొత్తవలస: కొత్తవలస హైస్కూల్‌లో పావురాలు ఎగుర వేస్తున్న హెచ్ఎం ఈశ్వరరావు,గురుదేవ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జగదీష్‌బాబు


వేపాడ: వేపాడ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినుల పిరమిడ్ విన్యాసం


బొండపల్లి: దేవుపల్లి కేజీబీవీలో విద్యార్థినుల పిరమిడ్ విన్యాసం


లక్కవరపుకోట: జమ్మాదేవిపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల పిరమిడ్ విన్యాసం / వేపాడ: స్వాతంత్య్ర పోరాట యోధుల వేషధారణలో వేపాడ హైస్కూల్ విద్యార్థులు / చీపురుపల్లి రూరల్(గరివిడి): అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో జెండా ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ జయప్రసాద్

రాష్ట్రపరేడ్‌లో చీపురుపల్లి విద్యార్థి


పిన్నింటి వెంకటేష్

చీపురుపల్లి: విజయవాడలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి స్వాతంత్ర వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన పరేడ్‌లో చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల 8వతరగతి విద్యార్థి పిన్నింటి వెంకటేష్ ప్రాతినిధ్యం వహించారు. జిల్లాకు చెందిన స్కౌట్స్, గైడ్స్ విభాగంలో ఆరుగురు విద్యార్థులను తొలుత పరేడ్‌కు ఎంపిక చేశారు. అయితే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఎదుట నిర్వహించిన పరేడ్‌లోకి మాత్రం ఇద్దరినే తీసుకున్నారు. ఈ ఇద్దరిలో వెంకటేష్ ఒకరు. వెంకటేష్‌ను ఆ పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, స్కౌట్ మాస్టర్ పీసీ స్వరూప్, పీడీ ఏ.మురళి అభినందించారు.

విద్యార్థులకు నగదు పురస్కారం


దత్తిరాజేరు: విద్యార్థికి నగదు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు, సర్పంచ్, హెచ్ఎం


బొండపల్లి: జె.గుమడాంలో విద్యార్థినికి నగదు అందజేస్తున్న దాతలు


లక్కవరపుకోట: కొట్యాడ హైస్కూల్‌లో విద్యార్థినికి నగదు అందజేస్తున్న మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సత్యనారాయణ

దత్తిరాజేరు: మరడాం ఉన్నత పాఠశాలలో 2022–23 విద్యాసంవత్సరంలో పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా ఆపాఠశాల 1997 బ్యాచ్ పూర్వవిద్యార్థుల సహకారంతో హెచ్ఎం బంగార్రాజు ఆధ్వర్యంలో మంగళవారం నగదు పురస్కారాలు అందజేశారు. పాఠశాలలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థి గాయత్రికి రూ.2 వేలు, ద్వితీయ స్థానం సాధించిన రాహుల్ శ్రీనివాసనాయుడుకు రూ. 1,500 అందజేసి, సత్కరించారు. సర్పంచ్ పోతల రామలక్ష్మి, గ్రామపెద్ద రవి స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జె.గుమడాంలో..

బొండపల్లి: మండలంలోని జె.గుమడాంలో పదోతరగతి పరీక్షల్లో ఆగ్రామస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ మంత్రి సన్యాసప్పలనాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు సూర్యప్రకాశ్,గోపి నగదు పురస్కారాలు అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో విద్యార్థిని ఎం.అశ్వితకు రూ.2వేలు, కె.సాయికిరణ్‌కు రూ.1,000 అందజేసి, అభినందించారు.

కొట్యాడలో..

లక్కవరపుకోట: కొట్యాడ హైస్కూల్‌లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ ఒక్కొక్కరికీ రూ.1,000 చొప్పున నగదు బహుమతి మంగళవారం అందజేశారు. ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల వేలం రేపు

గజపతినగరం: స్థానిక సర్కిల్ పరిధిలో వివిధ కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన 15 ద్విచక్ర వాహనాలను ఈనెల17వ తేదీన వేలం వేయనున్నట్లు సీఐ ఎల్.అప్పలనాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు గజపతినగరం పోలీస్‌స్టేషన్‌లో వేలం పాట నిర్వహిస్తామని, ఆసక్తిగల వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్యాన్ల వితరణ


అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫ్యాన్లు అందజేస్తున్న దాతలు

దత్తిరాజేరు: మండలంలోని ఆర్.రామచంద్రాపురంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు విశ్రాంత ఎంఈఓ గండి కూర్మినాయుడు జ్ఞాపకార్థం ఆయన సోదరుడు రామునాయుడు రెండు సీలింగ్ ఫ్యాన్‌లు మంగళవారం అందజేశారు. దాతకు అంగన్‌వాడీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి


గుర్లలో 'నాభూమి- నాదేశం' కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు

గుర్ల: దేశం కోసం పోరాడిన వీరులు, మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలో 'నాభూమి- నాదేశం' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తామని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ కల్యాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, తోట తిరుపతిరావు, ఇజ్జిరోతు ప్రసాద్, మంత్రి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత సైనికులకు సన్మానం

చింతపల్లిపేటలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో విశ్రాంత సైనికులను స్థానిక సర్పంచ్ జమ్ము శ్రీదేవి, నాయకులు జమ్ము అప్పలనాయుడు తదితరులు మంగళవారం ఘనంగా సత్కరించారు.


చింతపల్లిపేటలో విశ్రాంత సైనికులను సత్కరిస్తున్న సర్పంచ్ శ్రీదేవి, తదితరులు

వలంటీర్లకు నియామకపత్రాలు


వలంటీర్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

బొండపల్లి: మండలంలోని ముద్దూరు, కొత్తపాలెం గ్రామంలో ఖాళీగా ఉన్న గ్రామవలంటీర్ పోస్టులను అధికారులు భర్తీ చేశారు. వలంటీర్లుగా ఎంపికైన మునకాల కృష్ణవేణి, వై.ప్రశాంతికి నియామకపత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, తమ పరిధిలోని కుటుంబాలకు పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, ముద్దూరు సర్పంచ్ మునకాల పైడిపునాయుడు తదితరులు పాల్గొన్నారు.